కర్నూలు | నంద్యాల
వార్త
28 నవంబరు, 2023 మంగళవారం పేజీలు 4

# టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి - మాజీ మంత్రి



చాగలమర్రి, నవంబర్27, ప్రభాతవార్త: రా ష్ట్రంలో గ్రామాల అభివృద్ధి జరగాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని గ్రామాలకు వెళ్లే రహదారులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నాయని వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా మరిచిపోయిందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. సోమవారం మండలంలోని చింతలచెరువు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రికి గ్రామ సర్పంచ్ మాధవీ, టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే అక్కడే ఉన్న గంగమ్మ దేవాలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేసి బాబు వస్తే జరిగే మేలును వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని మహిళలు, నిరుద్యోగ యువత, ఇతర రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా కూడా రోడ్లు గుంతలమయంగా మారి అభివృద్ధి శూన్య ంగా కనిపిస్తుందన్నారు. బోర్లు వేసే కమిషన్ నుంచి ప్రతి పనిలో కోట్ల సా మ్ముల వరకు ఈ ప్రజాప్రతినిధులు అవినీతిలో కూరుకపోయారని నియోజకవర్గాల ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఎవరు పనిచేస్తారో గుర్తించి ఆదరించాలని ఆమె కోరారు. అలాగే మాజీ మంత్రి బైరవగుండాల వద్ద ఉన్నా కాశినాయన ఆశ్రమం వద్ద స్వయంభుగా వెలసిన భైరవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, చంటి, చెన్నకేశవరెడ్డి, అంకాల్‌రెడ్డి, చెన్నపురెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ సుప్రియా, నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ తల్ల నాగ రాజు, టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు, బాలగురప్ప, కొండయ్య, రామసుబ్బయ్య, బాబయ్య, నాగేంద్ర, పెద్ద కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీఓపెన్ అర్జీలపై.. ప్రత్యేక దృష్టి పెట్టండి

**జగనన్నకు చెబుదాం - స్పందనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**



**కర్నూలు, నవంబర్ 27, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం స్పందనలో వచ్చిన అర్జీలలో సంతృప్తి కేసుల శాతం పెరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా నిర్దేశించిన గడువులోపు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారంలో రిఓపెన్, అసంతృప్తి కేసులు లేకుండా చూసుకోవాలన్నారు, అర్జీలకు ఎండార్స్మెంట్ ఇచ్చేటపుడు నాణ్యతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ రూమ్ వెహికల్స్, పోస్టల్ బ్యాలెట్ తదితర వివిధ రకమైన కార్యకలాపాలు చేయవలసి ఉంటుందని అందుకు గాను ప్రతి ఒక్క ఆక్టివిటీకి ఇద్దరు లేదా ముగ్గురు శాఖల అధికారులను నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని దానికి అవసరమైన సమావేశం కూడా వారంలోపు నిర్వహిస్తామన్నారు. గతంలో నిర్వహించిన ఎన్నికల విధుల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ అంశాలలో తప్పిదాలు జరగవచ్చు వాటి మీద ఏ విధంగా కాన్సెంట్రేట్ చేయాలో సమావేశం నిర్వహించినప్పుడు చెప్పడం జరుగుతుందన్నారు.. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు కాకుండా ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఓపిఓ లను నియమించుకోవాల్సిన అవసరం ఉందని అందుకు సంబంధించిన ప్రొఫార్మా కూడా పెట్టడం జరిగిందని అందులో సంబంధిత వారి వివరాలను పొందుపరచి 10 రోజులలోపు ఇవ్వాలన్నారు.

# భక్తులతో పోటెత్తిన.. మల్లన్నక్షేత్రం..!











శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో కార్తికా రెండవ సోమవారం మరియు పౌర్ణమి ఘడియలు మధ్యాహ్నంవరకు ఉండడంతో శ్రీశైల క్షేత్రం పులకించింది. భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు. కార్తికమాసంలో ప్రభుత్వ పెలవుదినాలు, కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అదిక సంఖ్యలో క్షేత్రాన్ని చేరుకోవడం జరుగుతుంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎక్కడ చూసిన ఓంకార నాధంతో అద్యాత్మికత ఉట్టిపడుతుంది. క్షేత్రంకు నలువైపుల భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన బాగ్యం కోరకు బక్తులు పెద్ద ఎత్తున శ్రీశైలంకు తరలివచ్చారు. భక్తులు వేకుజాముననే పాతళ గంగమ్మ వద్ద పుణ్యస్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు. క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు.

• వివరాలు 2లో

## జాతీయ రహదారి నిర్మాణమా.. మజాకా..!

**: సుద్ద బిలుకుతో నేషనల్ హైవే నిర్మాణ పనులు**


**జూపాడుబంగ్లా, నవంబర్ 27, ప్రభాతవార్త**

రహదారులు ప్రగతికి చిహ్నాలు. అలాంటి రహదారులు నిర్మాణం కాంట్రాక్టర్ల కక్కుర్తి.. అధికారుల అవినీతికి చిహ్నంగా నిలువబోతున్నాయి. నాణ్యతా లోపంతో నాసిరకంగా నిర్మాణాలు చేపడుతూ ఇటు కాంట్రాక్టర్లు, అటు అధికారులు భారీగా అవినీతికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. రోడ్ల నిర్మాణంలో నిభందనలు పాటించడం లేదు. అధికారుల పర్యవేక్షణాలోపం కారణంగా పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన రోడ్ల నిర్మాణంలో నాణ్యత డొల్లతనం.. అవినీతిమయం కన్పిస్తోంది. జాతీయ రహదారి 340సి నిర్మాణం పనులు ఇందుకు నిదర్శంగా చేప్పవచ్చు. ఈ రోడ్డు నిర్మాణం పనులను పిఎస్‌కె కంపెనీ దక్కించుకుంది. రహదారి నిర్మాణం పనులను చేపట్టాల్సిన ప్రదాన కాంట్రాక్టర్ గుడ్‌విల్‌కు సబ్ కాంట్రాక్టర్లకు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఈ నిర్మాణం పనులను కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్నా అటు వైపు నేషనల్ హైవే అదికారులు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జూపాడుబంగ్లా నుంచి రుద్రవరం వరకు ముమ్మరంగా హైవేనిర్మాణం పనులు జరుగుతున్నాయి. రోడ్డు నిర్మాణానికి క్వాలిటి కంట్రోల్ అధికారులు ల్యాబ్‌లో నాణ్యతను పరిశీలించిన గ్రావెల్‌నే వినియోగించాల్సివుంది.



అయితే గ్రావెల్ కొనుగోలుకు డబ్బు లు అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్ఎంసి కాల్వ తవ్వకాల్లో వెలికి తీసిన సుద్ద బిలుకుతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. సుద్ద బిలుకుతో రోడ్డు నిర్మిస్తే మున్నాళ్ల ముచ్చటగానే వుంటుందని పలువురు రోడ్లు భవనాల శాఖాధికారులు పేర్కొంటుడం గమనార్హం. కోట్లాది రూపాయల నిధులు వ్యయంతో చేపట్టిన నేషనల్ హైవేరోడ్డు నిర్మాణం పనులు ప్రారంభ దశలోనే వున్నాయని, నాణ్యతగా నిర్మించేలా పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా వుందని ప్రయాణికులు, వాహనధోదకులు కోరుతున్నారు. ఈ విషయమై నేషనల్ హైవే జెఈ నాగస్వామిని వివరణ కోరగా జాతీయ రహదారుల నిర్మాణం పనులను పర్యవేక్షణ కోసం ఇతర అధికారులు ఉంటారని, రోడ్డు నిర్మాణం పనుల నాణ్యత వివరాలు తమకు తెలియవన్నారు.

## ఆ గ్రామంలో.. ఏమి జరుగుతోంది..!?



- కొనసాగుతున్న ఆత్మహత్యల పరంపర...
- ఆన్‌లైన్ ద్వారా గడ్డి మందు
- ఐదుగురు యువకుల ఆత్మహత్య..
- మరో వ్యక్తి ఆత్మహత్యా ప్రయత్నం
- ఇంతటితో ఆగేనా...?

**కాష్మోరా.. కవచ కవచ, ఓం ఫట్ ఓం క్లీం హోం ఫట్ అంటే మంత్రాలకు చింతకాయలు రాలేనా, అంటే బలవన్మరణాలు, మూఢనమ్మకాలు, చేతబడులు, వశీకరణ మంత్రాలు, ఇలా గ్రామానికి ఎవరో ఏదో చేశారని పుకార్లు షికారు చేస్తున్నాయి. పిట్టల్లా రాలిపోతున్న ప్రజలు. ఇందులో అందరూ యువకులే. ప్రాణాలు తీసుకునే పరిస్థితులు ఏమి ఉన్నాయి. గ్రామ ప్రజల్లో నెలకొన్న భ్రమలు, భయాలు తొలగించాలి. ముఖ్యంగా యువకులకు కౌన్సెలింగ్ ఇప్పించాల్సిన అవసరం ఉంది. ఇంత అత్యాధునిక యుగంలో సెల్‌ఫోన్ రూపంలో ప్రపంచాన్ని చేతిలో చూస్తున్న యువకులు ఆత్మహత్యలకు ఎందుకు ఆకర్షితులవుతున్నారు. ఇది ఆలోచించాల్సిన సమయం. ప్రతిఒక్కరూ ఆలోచించాలి. మరో ఆత్మహత్య జరగకుండా చూడాలి.**

**మిడుతూరు, నవంబర్27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరుకు కూతవేటు దూరంలో పీరు సాహెబ్‌పేట అనే గ్రామం ఉంది. గ్రామంలో రెడ్డి, బోయ, వడ్డే, ముస్లీంలు, ఒక నంబి కుటుంబం మాత్రమే ఉన్నాయి. ఇలా ఉండగా పీరుసాహెబ్‌పేట గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి గుంజ స్వాములు, ప్రసాద్, నల్లపుకుమార్, మూర్తుజావలి, బోయ రవికుమార్లఢ గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, ఇటీవల మరో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి ప్రస్తుతం కోరుకుంటు న్నాడు. వీరిలో స్వాములు మినహా మిగిలిన వారంతా పెళ్లి కాని యువకులే. వీరిలో ముగ్గురు గడ్డిమందును ఆన్‌లైన్‌లో తెప్పించుకున్నట్లు సమాచారం. గడ్డి మందు తాగిన వారు వెంటనే ప్రాణాలు వదలరు. దాదాపు వారం రోజులు మృత్యువుతో పోరాడి నరకయాతన పడుతూ చనిపోతారు. వీరి ఆత్మ హత్యలకు బలమైన కారణాలు ఏమిటనే విషయం వెలుగులోకి రావడం లేదు. యువకులు ఇలాంటి నిర్ణయాలు ఎందుకు తీసుకుంటారో అంతు పట్టడం లేదని గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఇలాగే మరికొందరు ఆత్మహత్యలకు ఆకర్షితులవుతున్నారని గ్రామంలో చర్చ కూడా జరుగుతున్నట్లు తెలిసింది. వారం రోజుల క్రితం ఒక యువకుడు ఆత్మహత్యకు ఆత్మ హత్యకు పాల్పడి చికిత్స పొంది ప్రస్తుతం కోలుకుంటున్నాడు. మరి ఈ సమస్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. చనిపోయే వారంతా యువకులే. తల్లిదండ్రులు కడుపుకోత ఆపాల్సిన అవసరం ఉంది. గ్రామంలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేసి ఆత్మహత్యలకు పాల్పడకుండా యువకులకు కౌన్సెలింగ్ చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే ఈ ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంటుంది. ఎక్కడైనా మహిళలు వేగంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. అయితే పీరుసాహెబ్‌పేట గ్రామంలో యువకులు ఆత్మహత్యల వైపు పరుగులు పెడుతున్నారు. కనుక గ్రామపెద్దలు, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి యువకుల ఆత్మహత్యలకు ఆకర్షితులుకాకుండా కౌన్సెలింగ్ ఇప్పించాల్సిన అవసరం ఉంది.

## నాటికి.. నేటికి.. ఏనాటికి వివేకానందుడు ఓ 'దిక్సూచీ'

**: వివేకానందుడుని స్ఫూర్తి తీసుకోవాలన్నా మంత్రి బుగ్గన**
**: రూ.20లక్షల వ్యయంతో డోన్‌లో కాంస్య విగ్రహావిష్కరణ**
**: రోడ్డును ప్రారంభించి డోన్-గుమ్మకొండకు బుగ్గన పాదయాత్ర**





డోన్, నవంబరు 27, ప్రభాతవార్త

మూడేళ్ళకిందట మొదలైన అభివృద్ధి ఫలాలకు జరిగిన అంకురార్పణ ఒక్కొక్కటిగా ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నాయి. రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల జాబితాలోకి మరో డబుల్‌రోడ్‌తోపాటు, విద్యుత్ వెలుగుల ప్రాజెక్టుకూడా చేరిపోయింది. డోన్‌నుంచి అబ్బిరెడ్డిపల్లెకు కొత్తగా వేయించిన డబుల్‌రోడ్డును బుగ్గన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బుగ్గన పట్టణంలోని ఇందిరానగర్ ఆంజనేయస్వామి దేవాలయంనుంచి అబ్బిరెడ్డిపల్లి క్రాస్‌రోడ్డు, చెర్వు, వెంకటాపురం మీదుగా గుమ్మకొండవరకు దాదాపు 12కి.మీ. పార్టీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, వైఎస్ఆర్ అభిమానులతో కలసి ఎంతో ఉత్సాహంగా పాదయాత్ర చేసారు. ఈ సందర్భంగా గుమ్మకొండ గ్రామంలో నిర్మితమైన ఆర్‌బికె సెంటర్‌ను ప్రారంభించి ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు.

**రూ.20లక్షల కాంస్య విగ్రహావిష్కరణ:** పట్టణంలోని జడ్పీ గెస్ట్‌హౌస్‌వద్ద నూతనంగా వివేకానంద సేవాసమితి ఏర్పాటుచేసిన వివేకానందుడి కాంస్య విగ్రహాన్ని మంత్రి బుగ్గన సాంప్రదాయబద్ధమైన సన్నాయిమేళ తాళాలమధ్య సాయం సంధ్యా...సమయాన ఆవిష్కరించారు. మంత్రికి ఈ సందర్భంగా...

2లో

## ఓటర్ల జాబితాలోని సవరణలకు పక్కా రికార్డులు నిర్వహించండి

- పారదర్శకతకు ఓటర్ల జాబితా సిద్దం చేయండి
- ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ మురళీధర్‌రెడ్డి



**నంద్యాల, నవంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధిః** ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు సంబందించి పక్కా రికార్డులు నిర్వహించాలని ఎలక్ట్రోరల్ అబ్జర్వర్, ఏపీఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టరు మురళీధర్‌రెడ్డి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్వో, ఎఈఆర్వోలను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కకలెక్టరు మనజీర్ జిలాని సమూన్‌తో కలిసి ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏఆర్వో, ఏఈఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు సవరణలకు సంబంధించి ఎలాంటి చిన్నపొరపాట్లకు తావు ఇవ్వకుండా పక్కారికార్డులు నిర్వహించాలని ఈఆర్వో, ఏఈఆర్వోలను అదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తూచతప్పకు వందశాతం పాటిస్తు ప్రొసిజర్ ప్రకారం తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. ఓటర్ల జాబితాలో కరెక్టు ఉన్నప్పటికి ప్రొసిజర్ ఫాలో కాకపోవడం వల్ల ఇటీవల ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. రోల్ అబ్జర్వర్‌గా తాను రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈఆర్వో, ఏఈఆర్వోలతో మొదటి సమావేశం నిర్వహిస్తున్నామని వచ్చే సమావేశాల్లో క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలిస్తానన్నారు. వచ్చిన క్లైమ్స్ అన్నింటిని పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు ప్రొసిజర్ ప్రకారం క్లియర్ చేసుకోవాలన్నారు. కలెక్టరు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో తొలగింపులు, నమోదుపై సాధారణ రీతిలో నోటిమాటగా కాకుండా నిర్ధిష్టమైన అధారాలతో రాతపూర్వకంగా ఫిర్యాదుల అందిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే తప్పుడు సమాచారం, ఫిర్యాదులు అందిస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం సంబంధిత వ ్యక్తులపై కూడ చర్యలు తీసుకుంటామని కలెక్టరు వివరించారు. కార్య క్రమంలో వైసీపీ తరుపున అమృతరాజ్, టిడిపి తరుపున శివరామిరెడ్డి, సిపిఎం నరసింహ, సయ్యద్ రియాజ్ కాంగ్రెస్ పార్టీ తరుపువారు మాటా ్లడుతూ ఓటర్ల జాబితాలోని డెత్ ఓటర్ల, డూప్లికేట్ ఓటర్ల తొలగింపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాంటి వివరాలు ఉంటే అధారాలతో నివేధిక ఇవ్వాలని పార్టీ ప్రతినిధులకు సూచించారు.

## సంగమేశ్వరంలో భక్తుల రద్దీ..



**కొత్తపల్లి, నవంబర్27, ప్రభాతవార్త :** సప్తనదుల సంగమేశ్వరంలో సోమవారం కార్తిక శుక్ల పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. కార్తిక సోమవారం విశేషదినం కావడం, గర్భాలయం బయటపడటంతో భక్తులు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా సప్తనదుల్లో స్నానాలు ఆచరించి, కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

## కొలనుభారతిలో భక్తుల సందడి

**కొత్తపల్లి, నవంబర్27, ప్రభాతవార్త :** నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో సోమవారం భక్తుల సందడినెలకొంది. కార్తిక పౌర్ణమి సోమవారం కావడంతో భక్తులు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా సప్తశివాలయాలను దర్శించుకుని కార్తిక దీపాలు వెలిగించి కాయ, కర్పూరము సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కొలనుభారతి అమ్మవారిని దర్శించుకుని వారి తల్లిదండ్రులు తమ చిన్నారులకు అకరాభ్యాసాలు చేయించుకున్నారు.



## అంతరాష్ట్ర చైన్ స్నాచర్స్ ఇద్దరు అరెస్టు..

**- 24 తులాల బంగారు అభరణాలు, రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం : జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**

**నంద్యాల క్రైం, నవంబరు 27, ప్రభాతవార్తః** ఒంటరి మహిళలు సాయంత్రం ఉదయం వాకింగ్‌కు వెళ్లె మహిళలను టార్గెట్ చేసుకొని దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు రాతేవత్‌మోహన్ నాయక్ అలియాస్ (కిశోర్ నాగూర్ కర్నూలు తెలంగాణ) పెసుకారి శ్రీకాంత్ (నాగూర్ కర్నూలు తెలంగాణ రాష్ట్రం) వారిని బానుముక్కల టర్కింగ్ వద్ద అరెస్టుచేశామని వారి నుండి 24 తులాల బంగారు, రెండు మోటార్ సైకిళ్లు సా ్వధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగ బంగారు కొన్న అన్వర్ అలిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరం చేయు విధానం గురించి తెలిపారు. నేరానికి వెళ్లె సమయంలో మోటార్ సైకిల్ నంబరు ప్లేటు తీసివేయడం ముందు నడిపివ్యక్తి హెల్మెంట్ పట్టుకొని బైక్ డ్రైవ్ చేస్తు వెనుకాల కూర్చున్న వ్యక్తి ముఖం కనిపించకుండా మాస్క్ ధరించడం, తలపై క్యాప్ పెట్టుకొని సిసి కెమెరాల్లో డ్రస్ రక రకాలు తెలియకుండా ఉండడానికి పాయింట్ మీద పాయింట్ సర్టుమీద సర్టు వేసి నేరం చేసిన తరువాత వారు వేసుకున్న డ్రస్‌ను తీసి బ్యాగులో పెట్టుకొని మరోక నేరం చేస్తారని వివరించారు. నిందితులపై కర్నూలులో నాలుగు కేసులు, తెలంగాణలో 2 కేసులు మొత్తం 10 కేసులున్నాయని తెలిపారు. ఈసమావేశంలో సిఐ నాగభూషన్ నందికోట్కూరు రూరల్ సిఐ విజయ్‌భాస్కర్, అర్బన్ సిఐ ప్రకాష్, ఆత్మకూరు ఎస్ఐ డివి నారాయణరెడ్డి, పాములపాడు ఎస్ఐ ఆశోక్‌లు పాల్గొన్నారు.

